ప్రజల మాట ప్రగతి బాట

మునుగోడు నియోజకవర్గం

# మునుగోడులో గెలిచేది బీఆర్ఎస్సే

**ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

**నాంపల్లి మండలంలో బీఆర్ఎస్ నాయకురాలితో కలిసి ఎన్నికల ప్రచారం**



నాంపల్లి: గట్ల మల్లేపల్లి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పక్కన రైతు బంధు సమితి మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి

నాంపల్లి, నవంబర్ 24 : ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది బీఆర్ఎస్సే అని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని గానుగుపల్లి, మహ్మదాపురం, గట్ల మల్లేపల్లి, తుమ్మలపల్లి, ఫకీర్‌పురం, సుంకిశాల, ముష్టిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా హారతులు, బోనాలు, కోలాటాలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ తనను దీవించి గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు . గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మునుగోడు నియోజకవర్గంలో లక్ష్మణాపురం, చెర్లగూడెం ప్రాజెక్టులు పూర్తయితే మునుగోడు సస్యశ్యామల అవుతుందన్నారు. గతంలో ఎమ్మెల్యే , ఎంపీ ,ఎమ్మెల్సీగా చేసిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో ఒక్క రూపాయి పనైనా చేయలేదన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడ నర్సింహారావు , ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సపావత్ సర్దార్ నాయక్, కారింగ్ హాలియా నర్సింహ, అందుగుల కవిత యాదయ్య, బాషపాక రాములు ,తుమ్మలూరి శ్రీరామ్ రెడ్డి, నాగులవంచ శ్రీలత, బల్గూరి విష్ణువర్ధన్, బోయపల్లి చంద్రయ్య దాసరి తిరుమలేశ్ ,వీరమల్ల భిక్షం, బత్తుల విజయ్ ,రామచంద్రం ,రమావత్ రవి నాయక్ పాల్గొన్నారు.



నాంపల్లి :తుమ్మలపల్లి లో ప్రచారానికి హాజరైన ప్రజలు

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ ఆర్. వీ.కర్ణన్



చండూరు :ఆర్ఓ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

చండూరు, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్. వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని డాన్ బోస్కో కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు అఖిల పక్ష నాయకుల సమక్షంలో ఈ వీ ఎంలల్లో బ్యాలెట్ పేపర్లను పొందుపరిచారు.అనం తరం నమూనా పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్ర మంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు, సహాయ ఎన్నికల అధికారి రవీందర్ రెడ్డి, డీటీ దీపక్,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే గొల్ల, కురుమల మద్దతు



గట్టుప్పల్: సమావేశంలో మాట్లాడుతున్న యాదవ, కురమ సంఘం నాయకులు

గట్టుప్పల్, నవంబర్ 24 : బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్ని గ్రామాల యాదవ,కురుమ ప్రజాప్రతినిధులు తీర్మానించారు. మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండెబోయిన వెంకటేశం యాదవ్, యాదవ సంఘం నాయకులు జక్కిడి విక్రంయాదవ్, శేరుగూడెం సర్పంచ్ పాన్కేర్లా నర్సింహ, ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుండే వెంకటేశం, మంగావెంకటేశ్, గుండెబోయిన బాలకృష్ణయాదవ్, మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం, రాజు, కుండే సరేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టండి

**• ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ**



చండూరు : అంగడిపేటలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ

చండూరు, నవంబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ అన్నారు. చండూరు మున్సిపాలిటీలోని 4,5 వార్డులో శుక్రవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, నకిరేకంటి రామలింగం, బోయపల్లి అనంత్, ఇరిగి రామకృష్ణ, ఇరిగి రామన్న, శంకర్, శ్రీను ఉన్నారు.

**ఎమ్మెల్యే కూసుకుంట్లను మరోసారి దీవించండి : జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి**

మర్రిగూడ : బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ప్రజలు దీవించాలని జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే కూసుకుంట్లకు మద్దతుగా మండలంలోని ఖుదాభక్షపల్లిలో శుక్రవారం ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోను,ప్రభుత్వ పథకాలను వివరించారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతోనే అభివృద్ధి ముందుకు సాగుతుందని కారు గుర్తుపై ఓటేసి ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మాగిరేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖరయ్య, నాయకులు కారింగు నర్సింహ, ఆంబోతు లక్ష్మణ్‌నాయక్, జాటోతు హనుమంతు, ఐతరాజు నాగరాజు,కారింగు యాదయ్య, సికిందర్, పాండు నాయక్, నగేశ్, లక్ష్మయ్య, సైదులు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురంలో..**

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని 99,98 100,101.102, 103,104 బూత్ పరిధిలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జక్కిడి ధన్వంత్‌రెడ్డి ,పల్లె గోవర్ధన్ రెడ్డితో కలిసి ఆయన గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండల కేంద్రంలోని మసీద్ వద్ద మైనార్టీ నాయకులను కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, నాయకులు బొడ్డుపల్లి గాలయ్య,ఏడ్ల సత్తయ్య, చిలువేరు కృష్ణయ్య,రాసాల వెంకటేశ్, ఉప్పరగోని చిరంజీవి,రాచకొండ గిరి, చంద్రశేఖర్, ఆషామ్, నాజిమెద్దిన్, రాసాల ఆంజనేయులు, దోసర్ల శివ, విజయ్, శివ ప్రసాద్, సింగం కృష్ణ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ వల్ల గట్టుప్పల్ మండలం ఏర్పడింది : జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం**

గట్టుప్పల్: బీఆర్ఎస్‌తోనే గట్టుప్పల్ మండలంగా ఏర్పడిందని జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంలో పలు బూతులలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయుకులు జులూరి పురుషోత్తం, చిల్కూరి ఆంజనేయులు, కిశోర్, కుకుడాల వినోద్, మల్లేశ్, శ్రీశైలం, అరిఫ్, నవీన్, మాణిక్యం, నరేశ్ పాల్గొన్నారు.



మర్రిగూడ : ఖుదాభక్షపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు



గట్టుప్పల్ : మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం,బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరిక



మునుగోడు : కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పాల్వాయి స్రవంతి

మునుగోడు, నవంబర్ 24 :మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో చిలుముల నర్సింహ, రుద్రయ్య, బేరి కృష్ణయ్య, కొంక కృష్ణ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగపాక యేసు, గోదాల రవీందర్ రెడ్డి, బొడ్డు నర్సింహ, వనం లింగయ్య, ముప్పవెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన బీజేపీ,కాంగ్రెస్ కార్యకర్తలు 20 మంది శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డిని తరిమి కొట్టాలి

**• బీఆర్ఎస్ నాయకురాలు స్రవంతి రెడ్డి**

మర్రిగూడ, నవంబర్ 23 : డబ్బు అహంకారంతో మునుగోడుకు వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పాల్వాయి స్రవంతి రెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయాలను కలుషితం చేసి వ్యాపారంగా మార్చిన రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ప్రజలు తరిమికొట్టాలన్నారు. బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.

**భూనిర్వాసితులకు బీఆర్ఎస్‌తో న్యాయం**

శివన్నగూడెం రిజర్వాయర్ భూనిర్వాసితులకు బీఆర్ఎస్‌తోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి అన్నారు.మండలంలోని చెర్లగూడెంలోశుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి రెడ్డి మాట్లాడుతూ నిర్వాసితులకు ప్రభుత్వం అన్నీ విధాలా అండగా ఉంటామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు ఆమె వెల్లడించారు. .ప్రజల మధ్యన మునుగోడు అభివృద్ధికి అహర్నిషలు పనిచేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి గెలపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్,సర్పంచ్ నల్ల యాదయ్య,ఎంపీటీసీ శిలువేరు విష్ణు,కోఆప్షన్ మెంబర్ యాకూబ్అలీ,రాష్ట్ర నాయకులు పొనుగోటి విజయరామారావు, పొనుగోటి వంశీధర్‌రావు,మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.